ఖిలావరంగల్: కోటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సువర్ణ

కరీమాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

గిర్మాజీపేట: అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న శ్రీవిశ్వేశ్వరసంస్కృతాంధ్ర కళాశాల ప్రిన్సిపాల్ సతీశ్

పరకాల : అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అంబేద్కర్‌కు నివాళి

- **వాడవాడలా రాజ్యాంగ నిర్మాత వర్ధంతి**
- **చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసిన ప్రముఖులు, నాయకులు**

ఖిలావరంగల్/కరీమాబాద్, డిసెంబర్ 6: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. వరంగల్ శివనగర్ తమ్మెర భవనంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి భాష్మియా, దండు లక్ష్మణ్, సంగి ఏలెందర్, ల్యాదల్ల శరత్ పాల్గొన్నారు. ఖిలావరంగల్ పడమరకోటలోని అంబేద్కర్ విగ్రహానికి 37వ డివిజన్ కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నలిగంటి అభిషేక్, డివిజన్ మాజీ అధ్యక్షుడు మేకల ఎల్లయ్య, బెల్లంకొండ సుధాకర్, గొర్రె నరేశ్, మైదం రవి, ఆకునూరి చందు, నిఖిల్, ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు. కోటలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు నలిగంటి విజయ్‌పాల్, బొడ్డు కుమారస్వామి, విజయ్, రాజు, అశోక్, రామస్వామి, బాబు, ప్రభాకర్, కరుణాకర్, విక్రంబాబు, శ్యామ్ నివాళులర్పించారు. కరీమాబాద్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని పలు కాలనీల్లో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జక్కుల రాజు ఆధ్వర్యంలో కరీమాబాద్ అంబేద్కర్ భవన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల్ల అంబేద్కర్, నీలం మల్లేశం, కడారి కుమార్, తరాల రాజమణి, కళావతి పాల్గొన్నారు.

సంగెంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ కళావతి

అంబేద్కర్ సేవలు మరువలేనివి

గిర్మాజీపేట/నర్సంపేట/నల్లబెల్లి/ఆత్మకూరు/చెన్నారావుపేట/నెక్కొండ/ఖానాపురం: అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరవలేనివని, ఆయన స్ఫూర్తిని భావితరాలకు అందించచాలని శ్రీవిశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాల ప్రిన్సిపాల్ సోనబోయిన సతీశ్ అన్నారు. కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థుల సమక్షంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రంగాచార్యులు, లింగమూర్తి, జయకృష్ణ, కుమార్, దేవరాజు, సుస్మిత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. నర్సంపేటలో అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సభ్యులు గోవర్ధన్, పాలక కవిత, నాగరాజు, స్వామి, సతీశ్, అరుణ, యాదగిరి, సదానందం పాల్గొన్నారు. నల్లబెల్లి మండలంలోని నారక్కపేట, నల్లబెల్లి, మేడెపల్లిలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. సర్పంచ్‌లు వక్కల మల్లక్క, లావుడ్యా తరుపతి, ఎంపీటీసీ జన్ను జయరావ్, కోర్నేల్, సంగూలాల్, కార్యదర్శి రహీం, వక్కల చంద్రమౌళి, వేణు పాల్గొన్నారు. ఆత్మకూరులోని ఆత్మకూరు, కామారంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతిలో తెలంగాణ విద్యావంతుల వేదిక కన్వీనర్ పెరుమాండ్ల శ్రీనివాస్, కందుకూరి నరేశ్, పోతుగంటి ఇందిర, డాక్టర్ సునీల్, మంద పూల పాల్గొన్నారు. చెన్నారావుపేటలో అంబేద్కర్ చిత్రపటానికి ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షుడు బారపాక నవీన్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీసెల్ గ్రామ అధ్యక్షుడు నర్మెట్ట సాంబయ్య, సొసైటీ డైరెక్టర్ జంగిలి రాజు, యూత్ మండల ప్రధాన కార్యదర్శి జంగిలి కిరణ్, సాగర్, ఆకులపెల్లి సుదర్శన్, సతీశ్, పైసా సారంగం, జంగిలి భాస్కర్, రాజేశ్, అందె ప్రవీణ్, జంగిలి కేశవ్, చిరంజీవి, మహాంకాళి పాల్గొన్నారు. నెక్కొండలో తెలంగాణ మాదిగ హక్కుల ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతిలో టీఎంహెచ్‌డీ ఉపాధ్యక్షుడు ఈదునూరి యాకయ్య, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఈదునూరి యాకూబ్, జిల్లా కార్యదర్శి డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారుడు ఈదునూరి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు, కందిక వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు తాటికాయల యాకయ్య, కార్యదర్శి జంజాల యాకయ్య, మండుల పరమాత్మ పాల్గొన్నారు. ఖానాపురం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు జగన్మోహన్‌రెడ్డి, చెడుపాక ఉపేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రజినీకాంత్, శ్రీనివాస్‌యాదవ్, పులి వెంకన్న పాల్గొన్నారు.

మహనీయుడు బీఆర్ అంబేద్కర్

పరకాల/శాయంపేట/కాశీబుగ్గ/నర్సంపేటరూరల్/దామెర/సంగెం/వరంగల్‌చౌరస్తా/గీసుకొండ: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బీఆర్ అంబేద్కర్ మహనీయుడని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సోదా రామకృష్ణ పిలుపునిచ్చారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో పలు పార్టీలు, సంఘాల నాయకులు వేర్వేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, ఒంటేరు సారయ్య, ఏకు రాజు, నాయకులు శనిగరపు నవీన్, దుప్పటి సుజయ్ రాణా, భట్టు రవి, దామ అనిల్, ఏకు రఘుపతి, మేకల దేవయ్య, పొదిల రాజు పాల్గొన్నారు. శాయంపేటలో అంబేద్కర్ వర్ధంతిని పార్టీలు, సంఘాల నాయకులు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు, ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగుల పవన్‌కల్యాణ్, బీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్, కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, మారపల్లి కట్టయ్య, రాజు, పత్తి శీను, మార్కండేయ, సమ్మయ్య, పరమేశ్వర్, దామెర లెనిన్, ఏబీఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు తూర్పటి రాజ్‌కుమార్, దళిత సంఘం నాయకులు అరకిల్ల దేవయ్య, మారపెల్లి క్రాంతి పాల్గొన్నారు. కాశీబుగ్గ జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ, సముద్రాల పరమేశ్వర్, కాంగ్రెస్ నాయకులు చిలువేరు శ్రీనివాస్, దాసరి రాజేశ్, కుసుమ సతీశ్, సింగారపు చిరంజీవి, తోట బాలరాజు, దేవునూరి రవీందర్, బీజేపీ నాయకులు బాకం హరిశంకర్, ఎరుకల రఘునాథ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ జన్ను భాస్కర్, జన్ను స్కైలాబ్ నివాళులర్పించారు. నర్సంపేట మండలంలోని రామవరం జీపీ కార్యాలయంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొడారి రవన్న అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు శనిగరం సుమలత, సురేశ్, అంగన్‌వాడీ టీచర్ హేమలత, ఆయా లక్ష్మి, గ్రామస్తులు ఈరెల్లి సాంబయ్య, సందీప్, ఆరెపల్లి రఘు, దోని పాల్గొన్నారు. ద్వారకపేట, మహేశ్వరం, లక్నేపల్లి, ఇటుకాలపల్లి, మాదన్నపేట, చంద్రయ్యపల్లి, భాంజీపేట, ముగ్దుంపురం, చిన్నగురిజాలలోనూ ప్రజాప్రతినిధులు, నాయకులు అంబేద్కర్ వర్ధంతిలో పాల్గొన్నారు. గురిజాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గొడిశాల మమత-సదానందంగౌడ్, వార్డు సభ్యుడు ఆముదాల రమేశ్, నర్సింగం, శ్రీనివాస్ పాల్గొన్నారు. దామెర మండలం పులుకుర్తిలో అంబేద్కర్‌కు మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దండు రాజు, ఎంపీటీసీ గోవిందు సంధ్య-అశోక్, మాజీ ఎంపీటీసీ జానపట్ల సుమలత, సీఆర్పీ రాజు, జిల్లెల మురళి నివాళులర్పించారు. దామెరలో జీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి నరేశ్, సర్పంచ్ శ్రీరాంరెడ్డి, ఉపసర్పంచ్ నాగేశ్వర్‌రావు, భిక్షపతి పాల్గొన్నారు. ల్యాదెళ్లలో ఆకునూరి మురళి, వెంకటస్వామి, పిట్టల రవి, సూదమళ్ల శ్రీనాథ్, మహేందర్, నరేందర్, మొగిలి, రాజు, కృష్ణంరాజు పాల్గొన్నారు. ఊరుగొండలో ఉపసర్పంచ్ విద్యాసాగర్, జన్ను సాంబయ్య, అక్కెళ్ల ప్రశాంత్, నల్ల మురళి, జన్ను రమేశ్, జన్ను అరుణ్, మహేశ్, జన్ను విజయ్, సుమన్ పాల్గొన్నారు. సంగెం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ కందకట్ల కళావతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, సర్పంచ్ గుండేటి బాబు పాల్గొన్నారు. లక్ష్మీపురం సెంటర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. వరంగల్ 16వ డివిజన్ ధర్మారం సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు.

శాయంపేట: నివాళులర్పిస్తున్న నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అరుణ

నేడు ఎల్బీ కాలేజీలో గోల్డెన్ జూబ్లీ వేడుకలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 6: లాల్ బహదూర్ కాలేజీ గోల్డెన్ జూబ్లీ వేడుకలు గురువారం కళాశాలలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ తెలిపారు. ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి తాటికొండ రమేశ్, ఓజీఏ అధ్యక్షుడు టీవీ గోపాలచారి, ఉపాధ్యక్షుడు సత్యేందర్ వనం, ఎకానమిక్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ గంగాధర్‌రావు, కాలేజీ చైర్మన్ కే నిరంజన్, సెక్రటరీ ఈ రాజేందర్‌కుమార్, ట్రెజరర్ బొల్లం ఆనంద్‌కుమార్, జీఎం రమేశ్ పాల్గొంటారని వివరించారు. సమావేశంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే రాజేందర్‌రెడ్డి, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ సదానందం, పీడీ బీ ప్రభాకర్, అధ్యాపకులు కె.నగేశ్, ఎండీ అష్జల్ పాల్గొన్నారు.

'ముదిరాజ్ రిజర్వేషన్‌ను పరిష్కరించాలి'

కాజీపేట, డిసెంబర్ 6: రాష్ట్రంలో నూతన సీఎంగా బాధ్యతలు చేపట్టనున్న రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన ముదిరాజ్‌ల రిజర్వేషన్ అంశాన్ని మొదటి కేబినెట్ సమావేశంలోనే పరిష్కరించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ కోరారు. కాజీపేటలో మెపా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మెపా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షల మంది ముదిరాజ్‌లు ఉన్నందున మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన వాకిటి శ్రీహరికి మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. ముదిరాజులను బీసీ డీ నుంచి ఏలోకి మార్చాలన్నారు. మెపా రాష్ట్ర కార్యదర్శులు రామకృష్ణ, నీరటి రాజు, కాజీపేట పట్టణ అధ్యక్షుడు రవి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శివ ముదిరాజ్, జిల్లా, మండల నాయకులు ఈరబోయిన వినోద్, అమ్మగారి రాకేశ్, దువ్వ దిలీప్, రావుల నిఖిల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పులి దేవేందర్ ముదిరాజ్

సమావేశంలో మాట్లాడుతున్న కార్తీక్

'నాయిని'కి క్యాబినెట్‌లో అవకాశం కల్పించాలి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 6: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి క్యాబినెట్‌లో అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని యూత్ కాంగ్రెస్ నాయకులు అలువాల కార్తిక్, బీమ వినయ్‌కుమార్ కోరారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 35 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ నియోజకవర్గ ప్రజలతో నాయిని మమేకమయ్యారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో నాయినికి అవకాశం కల్పించాలని కోరారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పర్నెం అరుణ్‌రెడ్డి, కె.సెహ్వాగ్, యువజన కాంగ్రెస్ నాయకులు అజ్మీర్ సునీల్‌నాయక్, భూక్యా మణితేజ, రాకేశ్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి పూజలు చేస్తున్న అరూరి రమేశ్

దేవన్నపేటలో వైభవంగా పడిపూజ

హసన్‌పర్తి, డిసెంబర్ 6: దేవన్నపేటలో వెన్నపురెడ్డి సంతోశ్ ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్పస్వామి పడిపూజ వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

బెటాలియన్‌లో హోంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలు

కరీమాబాద్, డిసెంబర్ 6: హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మామునూరులోని 4వ బెటాలియన్‌లో 61వ ఇండియన్ హోంగార్డ్స్ రైజింగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ హోంగార్డ్స్ సేవలు మరువలేనివన్నారు. హోంగార్డులకు అండగా ఉండి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం హోంగార్డులను సత్కరించారు. అసిస్టెంట్ కమాండెంట్లు జయరాం, రాంబాబు, ఆర్ఐలు శోభన్, రమేశ్, వెంకటేశ్వర్లు, దయాశీల, పురుషోత్తంరెడ్డి, రాజ్‌కుమార్, అశోక్ పాల్గొన్నారు.